REG.No.M.2185 REG-No.N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu New Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీజ బ॥౭ బుధవారము **15—10—30** { సంచిక ౪౩

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును:—

౧. సికింద్రాబాదు, ౨. భువనగిరి, ౩. జనుగామ, ౪. వరంగల్లు, ౫. మహబూబాబాదు ౬. ఖమ్మం, ౭. వికారాబాదు, ౮. మహబూబునగరు ౯. నిజామాబాదు, ౧౦. బెజవాడ. ౧౧ కరీంనగరము, ౧౨. నాందేడు, ౧౩. గుల్బర్గా, ౧౪. సూర్యాపేట, ౧౫. మిర్యాలగూడెం, ౧౬. దేవరకొండ, ౧౭. ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైద్రాబాద్ దక్కన్.

దాసబోధ

చిత్రపటాలంకృతము 831 పుటలు

శ్రీ శివాజి చక్రవర్తికొఱకు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము, శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మని దర్శించు రీతి, మోక్షము, మున్నగు నపూర్వాంశములు గలవు. రానడే గాంధీ, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథ రాజము. మానవ జీవితమునకిది భరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

కావలయును.

ఇంగ్లీషు, ఉరుదూ, బాగుగా తెలిసిన గుమస్తాయును, కాంపౌండరును (పురుషుడుగాని, స్త్రీగాని కావలయును. ౩౦ రూపాయలు మొదలు ౬౦ రు॥ వరకు వారియొక్క అర్హతలనుబట్టి వేతనమిలివ్వబడును. దరఖాస్తుదార్లు వారియొక్క పాఠశాల, మరియు ఇతరయోగ్యతా పత్రములతో దరఖాస్తులను, కావలసిన వేతనములను యీ దిగువ చిరునామాకు పంపుకొనవలెను.

హార్డీఅండుకో, కంటివైద్యశాల సికింద్రాబాదు

ఇందూరు సంస్థానములో విద్యాభివృద్ధి

ఇందూరునగరమున ప్రాథమికవిద్య నిర్బంధ పరచబడినది.

ఈ సంస్థానముయొక్క ౧౯౩౮-౩౯ సం॥ ర విద్యాశాఖ నివేదిక ప్రకటింపబడినది. ఇందుపై నేటి ప్రియాన్నిముచేలనే విద్యాభివృద్ధి కలిగినదని సూచింపబడినది. నివేదికాకాలమున పాఠశాలల సంఖ్యయు, విద్యార్థులసంఖ్యయు హెచ్చినది. హోల్కార్ కాలేజినందు ౫౬౮ విద్యార్థులుండిరి పరీక్షా ఫలితములుకూడ బాగుగ నుండెను. అనగా ప్రతిశతి ౫౦ మంది కృతార్థులైరి. ఈరాష్ట్రము న (౫) ఉన్నత పాఠశాలలు గలవు. వీనిలో ఒకటి ప్రైవేటుసంస్థ ఈ రాష్ట్రమున పాఠశాలలకు పోవు వయస్సుగల బాలురలో ౨౮.౩౮ బాలురును ౬.౨ బాలికలును, పాఠశాలలకు పోవు చున్నారు. బాలబాలికల ఆరోగ్యసంరక్షణార్థము ౭ డాక్టరులు నియమింపబడి యున్నారు. దేహపరిశ్రమ నిర్బంధ పరుచబడినది.

ఈ సంస్థానమున ప్రాథమిక విద్య ఉచితముగ గరుపబడుటయేగాక ఇందూరు నగరమున ప్రారంభవిద్య నిర్బంధ పరుచబడినది.

నివేదికాకాలమున ౨౩౮ బాలుర పాఠశాలలును, ౩౬ బాలికా పాఠశాలలును ఉండెను. ౫౭౮ బాలురును ౨౮౭౭ గురు బాలికలును, నిర్బంధ ప్రారంభవిద్య నేర్చుచున్నారు వీరిసంఖ్య హెచ్చించుటకొరకు అనుభవముగల అధికారి నియమింపబడియున్నాడు.

బాలికల విద్యగూర్చి చాల శ్రద్ధ వహింపబడుచున్నది చంద్రావతి మహిళావిద్యాలయమున ౪౭౧ బాలికలు విద్యనభ్యసించు చున్నారు. ప్రాథమిక తరగతులలో స్థలము చాలనందున మాధ్యమిక తరగతులలోనే బాలికలు చాల తీసికొను చున్నారు. ఈ పాఠశాల పరీక్షా ఫలితములుకూడ బాగుగ నున్నవి.

ఇంతియగాక విత తువులకై అహల్యా శ్రమము గలదు. నివేదికాకాలమున ఈ ఆశ్రమము నందుండియే విద్యనభ్యసించు స్త్రీలసంఖ్య ౯౯ యుండెను. వీరిలో ౨౫ గురికి ప్రభుత్వము వారు సహాయము చేయుచున్నారు. ఇందు నర్సింగ్, వంట, కుట్టుపని, తోటపని ముఖ్యముగ నేర్పబడును. ఆశ్రమమునందుండు స్త్రీలకు ఖేలనములు నిర్బంధములు. ఇదిగాక స్త్రీలకొరకు బోధనాభ్యాసపాఠశాలగలదు. ఇందు మూడుశాఖలు గలవు ఒకటి బోధనాభ్యాసనశాఖ రెండవది మాధ్యమిక విద్యాతరగతులు. మూడవది ప్రాథమిక విద్యాతరగతులు. దీనికొరకు వసతిగృహము కూడగలదు. బోధనాభ్యాసనశాఖయందు ౫౨ గురు స్త్రీలు గలరు. ఇచట విద్యాపద్ధతులుగాక గానము చిత్రకళ, కుట్టుపని, నేర్పబడును.

గ్రామములలో విద్యబాగుగ వ్యాపింప చేయుటకును, అది గ్రామజీవనమున కనుకరించునట్లుగా నుండుటకును, ఉపాధ్యాయులకు వ్యవసాయముగూర్చి నేర్పుటకొరకు స్కీము ఆలోచనలో యుండున్నది.

పై పాఠశాలలుగాక ఒక సాంకేతిక పాఠశాలయు, ఆయుర్వేద పాఠశాలయు, సంస్కృత కళాశాలయు గలవు. క్రిందిజాతులలో విద్యవ్యాప్తిపచేయుటకై వారికెన్నియో సౌకర్యములు గల్పింపబడినవి. మోఘియాజాతివారికి విద్యగరుపుటకు నిర్బంధ విధానములలో నుంచబడినది.

"రాజు"

హైదరాబాదు స్వదేశీసంఘమువారి ఒకమాట

కేవలము బల్లిగుద్ది ఉపన్యాసము లిచ్చినంతనే లాభములేదు ఉపన్యాసము లిచ్చువారు మొదలు సంపూర్ణముగా స్వదేశీ వస్తువులు వాడుట అవసరము. తర్వాత వారు ఇతరులకు స్వదేశీవస్తువుల నుపయోగించ ప్రోత్సహింపవచ్చును.

ప్రోత్సహించుట యనగా కేవలముపన్యాసములిచ్చుట గాదు వారు ఈరాష్ట్రపు భాషలగు తెనుగు, మరాటీ, కన్నడీ, ఉర్దూ భాషలలో నొక గ్రంధము వ్రాయవలెను. అందు క్రిందివిషయములుండవలెను.

౧. స్వదేశీవలన నేమి లాభము.

౨. స్వదేశీలేకుండిన నేమి నష్టము.

౩. స్వదేశీవస్తువులు మన దేశములో నేమేమి తయారగుచున్నవి.

౪. ముఖ్యముగా నీరాష్ట్రములోనే యే వస్తువులు సిద్ధమగుచున్నవి.

౫. ఈ వస్తువులు హైదరాబాదునగరములోను, నితర స్థలములలోను నేయే తావుల దొరుకును.--(వాని విలాసము.)

౬. ఈ వస్తువుల ధరలేమేమి మరియు నిట్టి వస్తువులకే విదేశముల సరకులకెంత తీసికొందురు.

ఇట్లు తయారుచేసిన గ్రంధములను నుచితముగా నింటింటికిపోయి కొందరు పంచిపెట్ట రావలెను. మరియు జిల్లాలలో వారికికూడ పంచిపెట్టునట్లు ఏర్పాట్లు చేయవలెను, ఈగ్రంధమున కగు ముద్రణావ్యయము చందాల మూలమున భరింపవలెను. మరియు తాము ఈగ్రంధముల నేయేకంపెనీల మాలాలయిత్తురో ఆ కంపెనీలవారికి వ్రాసిన తప్పక ప్రకటనలను నివిలువను నిత్తురు. ఈగ్రంధములు ౧ లక్ష వరకైన అచ్చువేయవలెను. కావున ప్రకటనల రేట్లవలననే సంపూర్ణముగా గ్రంధవ్యయము దొరకిపోవును. ఈప్రచారము చేసిన వేయిమీటింగులు వేలు చూర్ణచేసినదానికన్న నెక్కువ ఫలము నిచ్చును

ఈవిషయము లను స్వదేశీప్రచారము చేయు సోదరులు గమనింతురని నమ్ముచున్నాను.

ఇట్లు

చిత్రగుప్తుడు.

మోతీలాలుగారి ఆరోగ్యము

పండితమోతీలాలు నెహ్రూగారి యారోగ్యము దినదినాభివృద్ధిగావించుచున్నది, విషమశేరియాజ్వరము చేసాటను పోవుటతగ్గినది వీరికి హకీముహాస్తుగారు అహమదుఖాన్ సాహి వైద్యము చేయుచున్నారు వీరు ఇంకను చాలనేపు మారుండజాలరు వీరితోపాటు కార్యదర్శియు కుమార్తెయు జవహర్లాలుగారి కుమార్తెయు మసూరీలో నున్నారు వీరికి త్వరగా నారోగ్యము కలిగించుటకు మసూరీలోని క్రైస్తవులు చర్చిలో దైవ ప్రార్థన గావించిరి ప్రభుత్వోద్యోగులు వీరికి కొరకు తెలుప వాఞ్ఛించిరి.

ఆర్డినెన్సులు జాతీయోద్యమము నడుపబడునా?

సి. రాజగోపాలాచారిగారి యభిప్రాయము

సి. రాజగోపాలాచారిగారు తాము జేల పరిస్థితులను గుర్తెరిగిన పిమ్మట రేపొకాల్య మూరంభ పాలయమునో నిర్ణయించుకొందుమనియు ప్రస్తుతము రాజప్రతినిధిగారిచే అచరణములోను పెట్టబడిన ౧౦ ఆర్డినెన్సులచే భారత జాతీయోద్యమమునకు మార్పు జరిగినను అహింసా వ్రతమువందు మార్పు మాత్రము కలుగనేరదనియు ఇట్టి ఆర్డినెన్సులు జాతీయోద్యమము నడుపబడజాలదనియు, ప్రభుత్వమువారు చాల తొందరపడుచున్నారనియు ఇంతవరకు గావింపబడిన రాజీ ప్రయత్నములు [illegible] రాజప్రతినిధిమే [illegible] విన్నవించిన [illegible] కలుగుచుండెననియు, భారతదేశీయులు [illegible] ప్రభుత్వ [illegible] కాంగ్రెసు కార్యనిర్వాహకసభ [illegible] వెళ్లెదమనియు చెప్పిరి.

స్ట్రాట్స్మను లేఖ

ఇండియను డెయిలీమెయిలులో ప్రచురింపబడినస్ట్రాట్స్మను లేఖలలో అందములోని అంగ్లేయులు హిందూదేశమునకు [illegible] దలచుచున్నారనియు, స్వాతంత్ర్యోద్యమము దినదినము క్రమముగ తగ్గ తేజముగా [illegible] హించు-నియు, కొందరు ఈ యుద్యమము విజయవంతమైనదనియు పూర్వస్థితి [illegible] బ్రిటిషు ప్రజలకు [illegible] సహాయము లేదనియు [illegible] ఒక బ్రిటిషు ప్రముఖుడు [illegible] మహాత్ముడే [illegible] సంస్థానాధిపతులు [illegible] వుండెను.

మద్యపాన నిషేధము

విజయవాడలో శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారు మూరలనందు మద్యపాన నిషేధార్థము కల్లుదుకాణముల పై సత్యాగ్రహ మొనర్చిరి. ఇచట మద్యము విక్రయింపబడుటలేదు.

౧౩౩౮ ఫ తపాలశాఖా నివేదిక

నివేదికాకాలమున తపాలశాఖ అజమాయిషి ఇస్మాయిలు ౧౫ వ తేది [illegible] నవాబు సర్దారు నవాజ్ జంగ్ యారాజ [illegible] ఉండెను.

నివేదికాకాలమున ౩౮౮౫౩౧౮ ఉత్తరములు [illegible] గత వత్సరము కన్న [illegible] హెచ్చు బ్రిటిషు ఇండియా ఉత్తరములు [illegible] బట్వాడా చేయబడినవి, ఇదేవిధముగ ఇచ్చుట ౩ పాలశాఖలలో జేసిన బ్రిటిషుఇండియా లేఖలు [illegible] బట్వాడాచేయబడెను, [illegible] ౨ లక్షల ౨౫ వేల ఆదాయము హెచ్చుచుండెను.

నివేదికాకాలమున [illegible] లేఖలు [illegible] [illegible] వీనిలో [illegible] బట్వాడా చేయబడెను. వీనిలో (౩౮) [illegible] ఇవి తపాలబట్టము ప్రకారము [illegible] బట్వాడాచేయబడినవి.

నివేదికాకాలమున ౨౦౫౮౭ లేఖలు పార్సల్లు భీమా చేయబడెను. [illegible] వి. పి. లను [illegible] చేయబడినవి. సేవింగ్సుబ్యాంకునందు [illegible] ఖాతాలు తెరువబడినవి, ౩౮ లక్షల ౩౮ వేల పై చిల్లరవిలువ ధనము వుంచబడెను. [illegible] ఖాతాలు ఆపివేయబడినవి అందుచే ౨౭ లక్షలపై చిల్లర [illegible] ఇచ్చివేయ బడినవి అఖాఖా ౩౦వ తేదివాడు [illegible] ఖాతాలవారలకు ౩౨ లక్షలపై చిల్లర నిలువయుండెను తపాలచీట్లు విక్రయించుటచే [illegible] లక్షలపై చిల్లర ఆదాయము వచ్చెను. ౧ లక్షపైగా అమ్మబడినవి

నివేదికాకాలమున తపాలశాఖ [illegible] గతవత్సరముకన్న [illegible] యినది.

కనుక ప్రభుత్వము తపాలశాఖా [illegible] ప్రకాశించుచు మున్ముందు ఇంకను ఈశాఖ అభివృద్ధి పరచగలరని కోరుచున్నది.

మూలికా వైద్యము.

డాక్టరు ఎ. అష్రఫ్ గారు

అవనియందవతరించియున్న మూలికా, వృక్ష లతల, మహత్తును వైద్యశిరోమణులెల్లరును కొద్ది, కొద్దిగా తెలిసినవారలే గాని, పరిపూర్ణులెవరును లేరనుటకు సందియము లేదు అట్లు దీర్ఘముగ తెలిసి కొనగోరిన వారలితరులకు తెలియనొసగకయే కాలక్రమేణ మూలికా వైద్యమును మూలగల్పిరి. వనవాసులకు తెలిసిన మూలికలు పట్టణ వాసులకు తెలియవు ఏకమూలికలుతోనే వారు చిత్రములగు పనులు జేయుదురు. అంకోలము పశ్చిమ విషపురుగుల విషములకును, చర్మవ్యాధులకును, శాంతి పొడికి బదులుగా శాంతిజేయు సాధనముగాను, దీనిగింజలను ఎత్తి నతైలము ఇంద్రజాల మహేంద్రజాలము లు జేయువారి (బతుకునకును) పరిణమిల్లుచున్నది.

అపామార్గయను ఉత్తరేణిచెట్టు మూలికారాజమని బిరుదునొందినది. ఇది ఆయుర్వేద, యునాని వైద్యులలో మిగుల శ్లాఘింపబడినది. దీనిపుడకలతో దంతములను తోముదురు. వంత్రస్రావము, వ్రణములకు వాడుకొందురు. దీని యాకు అజీర్ణము శూలలను బోగొట్టును. దీని సమూల భస్మము దగ్గు, దమ్ము, శ్వాసకాసలకు తేనెతో నిత్తురు. నీళ్లాడలేనివారికి దీనివేరుగంధంతీసినీళ్లలో కలిపి త్రాగించి దానివేరు దారముతో ప్రసవించే వరకు కడుపుపైన కట్టుదురు. దీని యాకుతో మిరియాలు, వెల్లుల్లి, కొద్దిగా అతిమధురము కల్పి కుంకుడు గింజలంత మాత్రలు జేసి చలిజ్వరముల కిత్తురు. తేనటీగలకు వెళ్లినవారగలు ఆ తేనెటీగలుకుట్టినబాధ కోర్వజాలక ఉత్తరేణి సమూలము నీళ్లలో వేసి కాచి, ఆనీళ్లతో స్నానము జేసి, కందిరీగలు, తేనెటీగల బాధనుండి విముక్తి నొందెదరు.

అడుగు. దీనియాకులు ఏనుగకుమిగుల ప్రాణము. దాని చర్మమునకు ఎట్టికురుపువచ్చినను దాని ప్రాణమునకు ఎట్టిసంకటము కలిగినను, అందుగు దాని వైద్యుడని గ్రహించును. ఇదుకే దీనికి గజభక్షయని పేరువచ్చినది. అడుగు యాకు నూరికట్టిన వ్రణములలోని క్రిములు బాగక వెలుపడును. దీని పాలను ఎండించి బిళ్లలుగ బోలు జేయుదురు. వాపులకును, శ్లేష్మదగ్గులకును వాడుదురు.

పెనువేప. దీనినే పెద్దమానయందురు. రక్త గ్రహణితో బాధింపబడువారికి దీనిచెక్క కొద్దిగా పెరుగుతోనూరి త్రాగించిన గ్రహణి కట్టుబడును దీనియాకు పెట్టగా మ్రింగనూరి దంశములకు పట్టించిన ఆయాసములేకనే ... పట్టించిన, పలుచని మజ్జిగతో నూరిపట్టినచో, కొందురు. కడుపులో తున్న సంక్లు ములుగొబ్బి (ములుగోరింట) కషాయముతో కట్టు పడును. మూలికామహత్తు ఎల్లదేశములవారును, ఏకరీతిగా శ్లాఘ్యము జేయుచున్నది. అందుకు దృష్టాంతముగాను సారసపాల (పాల సుగంధి) (Sarsaparilla) యను మూలికను గమనించిన యెడల జగమెరిగిన మూలిక యనవచ్చునే గాని, వేరొండుకాదు. రక్తమును శుద్ధిజేయు మూలిక దీనికి సమానమైనదిలేదు. దీనితో తయారుచేయబడిన ద్రవపదార్థములు లక్షలకొలది విక్రయమున కమ్ముడుబోవుచున్నవి. ఒక మూలికతో మరియొక మూలిక జేర్చబడినయెడల ఆయా రోగముల కౌషధములగును ఏయే రోగముల కెట్టియౌషధ ములవసరములో వాటి వివరములను తెలిసి కొనగోరు వైద్యులు ముఖ్యముగా వస్తుజాలముల గుణములను జాగరూకతతో కనిపెట్టవలయును. నెమలిఅడుగు, చిత్రమూలము, అగ్నివేండ్రము, చర్మమునుకాల్చి పొక్కునట్లుజేయును. కానుగ, తెంకాయ పొక్కిన వాటిని మాన్పును. బావంచాల నూనె, మండవసుపు, ముంతమామిడి మున్నగునవి మచ్చలను బోగొట్టుటయందు హితకారులు. వసపసి పిల్లల కడుపుబ్బరమును దీయును. నాగుబాము యున్నచోట దీనిపొడిని దానిమీద చల్లినతోడనే అది మందమతియై కండ్లకు వాచ్చువచ్చినరీతిగా నక్కడనే తారులాడును. నరమూత్రమును దాని మీద చల్లగానె పారిపోవును. తెల్లగజ్జెరు ముదర వేరు ఆవుపాలుతో శుద్ధిజేసినచో నేత్రరోగములకు హితకారి. ముల్లుతోటకత్తును పిండిజేయును నేరేడు చెక్క కషాయముతోనూరి పుటమువిడిన లోహము సిందూరించి అతిమూత్రవ్యాధులను గొట్టును. వాదరాశి తాళకమును భస్మము జేయును. కమ్మగగ్గెర యను సబ్జాఆకురసము చెవిపోట్లకును, ముక్కులో కుంకుమకేసరిజేర్చి అరవముపిండిన పురుగులు వెలువడి పీనస కుదురును. వేపపట్టలోనున్న మెత్తని అకువంటి భాగమునునలిచి చెవిలోపిండిన పావుగంటకు పురుగులు పైకివచ్చి కపాలగండమాడలు కుదురును. మూత్రము నుండి రాతిఇసుకవలె పడుతున్నవారికి [శిలా మేహము] చందనీభలు వాయువు. చక్రాంతం కూర, కొండపిండి కూర, స్నేహ పాత్రములు. త్రిఫాలయను జెముడులో బోలుపెట్టి మూసి నలుబది దినములైనపిదప దాని తీసి సీసాలో భద్రపరచి గర్భిణులకు విరేచనము మందగించినపుడు దీనిపొగ ఒక పుష్పమునకుపట్టి దానివాసన జూచునపుడు సుఖవిరేచనమగును. మూలికాపంక్తులలో వాటివాటి స్వాభావికమును బట్టి వైద్యోక్తములు ౩౨ వైద్యగణములుగా భాగించిరి. లెక్కకెన్నిగణములైనను ఆయా లికలం జేయుపనులు, శాస్త్రరీతిగా జేయవలెనన్న, ఆ మూలికలను ఎప్పుడు కోయవలెనో, ప్రతియొక్క మూలికకు ఎంత ఎండతగలవలెనో, అదియెప్పుడు పక్వమగునో, గుర్తెరిగి తీసిన వైద్యులు మూలికా గణములలో, నవలోహములు కలిసియున్నవని గుర్తెరుగుదురు. కావున మానవ, పశు, వృక్ష, జాతుల రోగములన్నిటికిని చికిత్సలవసరములై యున్నవి. భగవంతుడు సృష్టించిన ఒక చిన్నమూలికయును, ఎంతో గణనకెక్కి మానవశాలిటి సంజీవియై వెలయుట చోద్యముగాదే!

గుజరాతులో భూమిశిస్తు తగ్గింపు

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

... ౩౦ సంవత్సరముల భూమిశిస్తు పన్నుల నిరాకరణోద్యమము ఏలవ చెల్లించని గుజరాతులోని కొన్ని భాగములలో స్థానిక భూస్వాములు ... ప్రభుత్వమువారి అనుమతిపై అప్పులిచ్చి భూమిశిస్తు రాబట్టుకొనుటకు పూనికొనియున్నారు.

ప్రభుత్వమువారు భూమిశిస్తు వసూలు జేయుటలో రైతుల ఆస్తుల జప్తుచేసినను తిరిగి కొన్నాళ్లకు రైతుల కొసం గెరకని పన్నుల నిరాకరణమునకై ప్రోత్సహించువారు ప్రచారము చేయుచున్నారు. కనుక ఇక, భూమిశిస్తు వసూలు చేయుటకై అవలంబించుచున్న విధానములో యిందు కొంచెమాటి మార్పు చేయబడెను. భూములుతప్ప ఇతర ఆస్తులు భూమిశిస్తు రాబట్టుకొనుటకై విక్రయింపబడిన పని క్రొత్త మజమానులకు ...

ఇదేవిధముగ గ్రామాధికారుల రాజీనామాలు కూర్చి ప్రచారము చేయబడుచున్నది. ఇప్పుడు రాజీనామా ... గ్రామోద్యోగులను ప్రభుత్వమువారు ... మంచుకొనెదరని ప్రోత్సహించబడుచున్నది, కనుక రాజీనామాల నిచ్చువారు బాగుగ ఆలోచించుకొన వలయును.

ఏలయన జిల్లాధికారులు రాజీనామా నిచ్చిన స్థానె క్రొత్త వారిని నియమించుచున్నారు. ఇంతవరకు రాజీనామా నిచ్చినవారిస్థానే ఎవరు నియమింపబడకపోయిన పూర్వమున్నవారు తాన ..., కాని క్రొత్తవారు నియమింపబడినచో పూర్వముండ్నవారి అధికారము తొలగిపోవును.

ప్రకటన

నాభర్త అయిన నీలంబస్విరెడ్డి సాకీ మాటూరుపేట జాగీరు తాలూకా మధిర కాలంచేసినాడు. నాకొమారుడును మామయు గలరు, నామామ పేరు నీలంబస్విరెడ్డి, కొడుకు పేరు నీలంబ్రహ్మరెడ్డి, నామామ చాలావృద్ధుడు అతనికి త్రాగుడు అలవాటు విశేషము. అతినిబుద్ధి అతనిస్వాధీనము దప్పినది. తినలాభ నష్టములనే తానుగమనించే స్థితిలో లేడు. నాకొడుకు మైనరు. 10 యేండ్లవాడు. నేనేమిటి పెత్తనముచేయుచున్నాను. వ్యవసాయము గృహకృత్యములు ఇచ్చిపుచ్చుకొనుటనేనే చేయుచున్నాను. నామామకు ఒకకుమార్తెగలదు. కొంతమంది స్వార్థపరులు వ్యాజపునర్దాగలవారు బుద్ధిచెడిన నామునలి మామను తమస్వాధీన పర్చుకొని నాహైనరు కుమారునకు నష్టముగలిగించే తలంపుతో ఆస్తినిఅన్యాక్రాంతం చేయించవలెనని ప్రయత్నించు చున్నారు. మాకుటుంబమునకు ఇంతవరకు ఎట్టిఋణములు లేవు. మాకిలోకులవలన బాకీలురావలసి వున్నవి. మామామతో ఆయన బిడ్డపేర ఆస్తిరాయించ వలెనని లేకయితరులకు లాలుచీక్రయములు తాకట్టులు చేయించవలననే చేసెప్రయత్నములు నాకు తెలిసి ఇందుమూలముగా అందరికి తెలియజేయుటము యేమనగా! నదబ నామామగారితో ఎవరు ఎట్టివ్యవహారము జరుప గూడదు. వారికి ఎవరును బాకీలు వసూలు యివ్వగూడదు అప్పుపెట్ట గూడదు. ఎవ్వరైన మా మామతో ఎట్టివ్యవహారము జరిపినను అది మాకుటుంబమును కుటుంబ ఆస్తిని బాధించజాలదు. వ్యవహరించినవారే నష్టపడవలసివచ్చును

నీలంబ్రహ్మారెడ్డిమైనరు అయినందున సర్బరాహ్కార్ తల్లి నీలం నారాయణమ్మ జవుజే బస్విరెడ్డి సాకిన్. మాటూరుపేట జాగీరు తాలూకా మధిర జిల్లా వరంగల్.

ఇట్లు,
అ॥ నిషాన్ నీలం నారాయణమ్మ

సహపఙ్క్తిభోజనము చేయుడు

(చిత్రగుప్తుడు)

హిందువులందు ప్రబలిన దురాచారములలో నెవరికివారే తెరచాటులలో తలుపుచాటులలో భోజనముచేయుట యొకటి. అన్ని విషయములలో కలసిమెలసియుండుట భోజనసమయము వచ్చినప్పుడుమాత్రము బ్రాహ్మణులు తమ యింట్లకువచ్చిన వారిలో బ్రాహ్మణులు లోపలియింటిలో కోమటుల వరాండలలో శూద్రులు బయటి అరుగులమీద అస్పృశ్యులు బజారులలో భోజనముచేయ మొదలుపెట్టుదురు. ఈయుదాహృత చాతుర్వర్ణ్యములలో శూద్ర అస్పృశ్య జాతులకే విశేషము తప్ప బ్రాహ్మణవైశ్యులతో కలసినప్పుడు వారి యిండ్లబయటిభాగమందు వారు కుక్కలకు పందులకు వేసినట్లు అన్నము మెత్తివేయగా గతుకుటయేమి "ఆత్మగౌరవమో" ఊహింపుడు

హిందూసంఘము ఇట్టి అమర్యాదలచేత నితరమతస్థులచేత నహీనము అత్యంతలముగాన గౌరవింపబడుచున్నది. ఐకమత్యహీనత్వము నుండి యొక కారణము అగుచున్నది. అయితే కొందరు మీమాంసములు ప్రాచీనకాలమునుండి వచ్చిన యీ "సదాచారము"ను నెట్లు మాను కొనవలెనయ్యాయని ప్రశ్నింతురు. ఇది ప్రాచీనమా లేక మాధ్యమికమా విచారింతము.

ప్రాచీన మనవేదకాలమని యర్థముచెప్పిన నందు చాతుర్వర్ణ్యములవారు వేరువేరు ఒకరినొకరు చూడకుండ అంటకుండ గాలిసోకకుండ భుజింపవలసినదని ప్రమాణములు మాకెందును గోచరింపలేదు. ప్రాచీనచరిత్రలు చూచినను అందిట్టి సిద్ధాంతములు కానరావు. క్షత్రియవరిష్యక్తులైన భార్యలను బ్రాహ్మణులు తమకులము చెడగొట్టకొనకుండ వివాహమాడిన యాకాలములో సింకభోజనములందువ్యత్యాసములకు తావెక్కడిది.

ఇక స్మృతములందును నిట్టి యాచారము లుండినట్లు కానరావు. ఈస్మృతకాలములోనె హిందూసంఘపతనము ప్రారంభమయ్యెను. ఎవరికిదోచిన శాస్త్రములు వారు వ్రాసిరి. హిందూస్థానములో ననేకరాజ్యములు, నారాజ్యములలోభిన్నభిన్నాచారములు, భిన్నభిన్న ప్రభుత్వములు యీ రాజుల నిరంకుశములు మున్నగునవి. యుండుట యయ్యెను. యీభిన్నభిన్న పరిస్థితులకు వేరువేరు కులములలో వేరువేరు శాస్త్రములు త్పత్తియయ్యెను. యీ దక్షిణమున నేటికిని మలబారులో నీ హిందువుల యాచారములు మనకు భిన్నములు. అచ్చట నంబూద్రి బ్రాహ్మణ బాలికలకు రజస్వలానంతర వివాహములేజరుగుచున్నవి మనవారు నెత్తికివెనుక భాగమున జుట్టుపెట్టిన అచ్చటివారు వెనుక గొరిగించి ముందు జుట్టుపెట్టుదురు. కాశ్మీరదేశమందు చేపలుతినిన అగ్రజాతులవారికి తప్పులేదట. కావున మన దేశమువారు వారిని మత్స్యబ్రాహ్మణులని హేళనముగ వ్యవహరించుచుందురు.

కావున ధర్మశాస్త్రములు సర్వకాల సర్వావస్థలయందును ననుసరింపవలెనని తలంపకూడదు. అయినను అట్టి ధర్మశాస్త్రములలో భోజనాదికములలో పట్టింపులేకనుపిరదు. ఆపస్తంబ ధర్మసూత్రములలో నుయుకొనుడు. [illegible] శాకాహారాది [illegible]

త్రైవర్ణికేభ్యో" అనగా శూద్రులు, ఆర్యులు చూచిన ప్రకారము వారి యిండ్లలో వంటచేయవచ్చును. అనగా శూద్రులువండిన యన్నము పై మూడు జాతులవారు తినవచ్చును.

ఇట్లు శాస్త్రములందున్నను ఇప్పుడుమన దాక్షిణాత్యులలో అనగా పంచద్రావిడులలోమాత్రము భోజన విషయముల లోచాల పట్టుదల చూపింపబడుచున్నది. వైష్ణవులు తెరకట్టుకొని నితరజాతులకు కనబడకుండతిందురు. బ్రాహ్మణులు లోపలియింటిలో తమసజాతీయులతో మాత్రమే తిందురు. శైవులు లింగము కట్టుకొనినవారి యిండ్లలోతిన్నా. కోమట్లు, బ్రాహ్మణులవలెనే శాకాహారులు. కాని కోమట్లు బ్రాహ్మణుల యిండ్లతిందురు కాని బ్రాహ్మణులు కోమట్ల యిండ్లలోతినరు ||ఇక రెంటికి చెప్పినవారు శూద్రులు. వీరిఇండ్లలో పై యుభయజాతులవారు తినరు. కాని శూద్రులు పై రెండుజాతులవద్ద తిందురు. అనగా వారియన్నము మాత్రమే తిందురు. వారితర్వాత గూర్చునితినరు.

ఈ యాచారము (లేక దురాచారము) ఎట్లు వచ్చెను. అని విచారింతము దీనికి ముఖ్యముగా మూడుకారణములు కనబడుచున్నవి.

(౧) జాతి వైషమ్యము.

(౨) మద్యపానమాంసభోజనములు.

(౩) ముసల్మానుల కస్త్రి సంస్కారము లేకపోవుట.

ఈ మూడువిషయములను నించుక వివరించువరకు మా పాఠకులు వీని లోని స్వారస్యమును గ్రహింపజాలరు

౧ ప్రపంచమతములలో హిందూమతమందు తప్ప ఇతరమతములలో నందరును సమానముగా భావింప బడుచున్నారు. ఒక హిందువు తాను హిందువుగా నుండునంతకాలము ఎన్నివిధముల తపస్సుచేసినను నెన్ని యుత్తము గుణములు కలవాడైనను తన ప్రస్తుతజన్మముతో తెచ్చుకొన్న పదవికన్న హెచ్చువానిని పొందజాలడు. కాని యదేమిచిత్రమో ఆ హిందువు ముసల్మానో లేక క్రైస్తవుడో యైనంతమాత్రమున వానికి స్వమతస్థులలో సమానమైనపదవి లభించును. హిందూ వేదములందు మానవులలో నెట్టి భేదములను గానము కాని యాచారము ముదిరి యెచ్చుతగ్గులను కల్పించినవి. దీనివలన హిందువులలో నొక భాగము తాము పూర్వజన్మమునుండియే ఈ జన్మమువరకు గొప్పతనము తెచ్చుకొనినారమని గర్వించి యితరులతోనట్లు చెప్పికొని సమర్థించుకొనుటయు, నింకొకభాగము పూర్వకర్మ ప్రారబ్ధముచే నిట్టి హైన్యస్థితిని జన్మమందు వచ్చితిమని భావించి తమ సోదరులతో నెంతవాదించినను ఫలములేక వ్యసనపడుటయు సంభవించి హిందూత్వమునకే మొత్తముపై సంపూర్ణపతనము సంభవించినది.

౨ ఇకరెండవది నేటికాలమున నసహనమును కొంతవదలిన హిందువులతో నీ సపఙ్క్తి భోజన సమస్యను లేవదీసినవారి వాదనాదములలో నొక యంశము బయలుపడుచున్నది. అదేదన బ్రాహ్మణేతరులు మాంసభక్షులు అనుట ఇది కొంతవరకొప్పుకొనదగినదే. శాకాహారులును మాంసాహారులు కలసి భుజించునప్పుడు మాంసముగూడ వడ్డించుట చాలగొప్పతప్పు. అటుగాక యిండ్లకును శాకాహారమేయుండినప్పుడు యీవాదమునందు సారముండదు. మాంసాహారులను మాంసమునుండియే, స్పృశ్యాస్పృశ్యనావ్యముపరికించియుండుటతో మొదలైనట్టిది మరియు నీ మాంసాహారము మంచిదా చెడ్డదా యనువాదము అగస్త్య, శుక్ర, వశిష్ఠ, మను ఆపస్తంభ, గౌతమాది ఋషులచేతను పరిష్కరింపబడినదిగాదు. కావున శాకాహారులు మాంసాహారులపై యాక్షేపింపకూడదు. సభలందుగాని, విందులందుగాని, సంతర్పణలందుగాని, యితర సంఘ సమావేశములందుగాని హిందువులందరు కలసినప్పుడు శాకాహారప్రయుక్తముగు భోజనమందుసపఙ్క్తిభోజనమునకై యెవ్వరికిని యాక్షేపణ యుండకూడదు.

౩ ముసల్మానుల చర్చ హిందూస్థానమందు తెచ్చినందులకు కొందరికాశ్చర్యము కలుగవచ్చును. కాని నాకిది చారిత్రక ప్రమాణముగా దోచుచున్నది నేటికాలమున హిందూస్థానములో ఉత్తరదేశమందు దృష్టదోషము కాని తెరచాటుగా, శూద్రవిరసనము కాని లేవు. అచ్చట అందరును నొకేపఙ్క్తిలో భుజింతురు. తర్వాత మహారాష్ట్రములలో నయాచారము కొంతవరకు కనబడుచున్నది కాని ఆంధ్రులలోనింతపాటిసామరస్యము కనబడదు. ఆంధ్రదేశము మొదలుకొని దక్షిణమునకు పోనుపోను జాతి వైషమ్యములు బహుళమగును. అరవవారలు శూద్రులను బ్రాహ్మణులిండ్లలోనికి రానిచ్చుటకిష్టము. అనేక బ్రాహ్మణ హోటల్లలో (అనగా అశాస్త్రీయమైన అన్నవిక్రయ స్థలములలో) శూద్రులకన్నము పెట్టరు. మద్రాసువంటినగరములో అద్దెయిండ్లముందరను, పూటకూళ్ళముందరను, బ్రాహ్మణులకుమాత్రమే" యనివ్రాసిపెట్టుకొని యున్నారు. అరవలకన్న మళయాళీల గారడీ యింకను విచిత్రమైనది అస్పృశ్యులను మలబారులో దేశబ్రాహ్మణులుచూడనే కూడదు. దీనికంతయు కారణమొకటియని నా యూహ. మహమ్మదీయులదాడి మొట్టమొదలు ఉత్తరహిందూస్థానమునకుతగిలెను. తర్వాత మహారాష్ట్రులకు. వారితర్వాత కొంచెముకొంచెము ఆంధ్రులకు. అరవవారి టిప్పూసుల్తాను యొక్కదెబ్బ తగులకపోయెను. మొన్నమొన్న మాపిల్లాలు మళయాళమువారిపై వైషమ్యము చూపిరి.

కావున ఉత్తర హిందూస్థానములో ముసల్మానులతో పోరాటము విశేషమగుటచే నచ్చట హిందువులు నిరంతరయుద్ధములు చేయునప్పుడు భోజనసమయములలో పంచవర్ణములకు వేరువేరు తెరచాటు మడినంటులు, శాకాహార పాకశాలలు మాంసాహారయుద్ధశాలలుకల్పించి సావకాశముగా నొకజాతిదృష్టి యింకొకజాతిపై పడకుండ కాపాడుకొనుట కష్టము. మరియు నీపద్ధతి యుద్ధకాలములందు ఐకమత్యభంగము విశేషముగాప్రాణము లర్పించువారు బ్రాహ్మణేతరులు. వారిని నీచముగ చూచినచో నేమిప్రమాదము వచ్చునో! కావున ఇట్టిభేదముల పాటించుటనీతికాదని యూహించియుందురు, దక్షిణప్రథమున ముసల్మానుల దాడులు తక్కువయగుటచే నీ సంస్కారము లేకపోయెను. కావున మాపిల్లాలు హిందువులపై ౧౦, ౧౨ సంవత్సరములక్రిందట తిరుగుబాటు చేసినప్పుడు బ్రాహ్మణులనోట మాంస ఖండముల గ్రుచ్చిరని వింటిమి

పై కారణములచేత సపఙ్క్తి భోజనము నకును, ముసల్మానులదాడికిని కొంత సంబంధము కనబడుచున్నది. యుద్ధకాలములో భోజనాది సాంఘిక వ్యవహారములందు భేదములు లేకుండెననుటకు మన యాంధ్రదేశ మందలి చరిత్రయే తెలుపు

(౭ వపేజి ౩వ కాలముచూడుడు)

విలేఖరులకు సూచన

దిగువవ్యాసములు ప్రకటింపబడవు:—

(౧) కలహా వక్కులి.
(౨) పరిశోధనోద్యమము.
(౩) జాగీరుదారుహక్కులు.
(౪) అన్నదాన ఫలము.

సంపాదకుడు

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ ఆశ్వీజ బ॥ ౧
బుధవారము

సాంకేతిక పాఠశాలా ఫలితములు

హైదరాబాదు నగరమున టంకసాలయందు కేంద్ర సాంకేతిక పాఠశాల కొన్ని సంవత్సరముల క్రింద స్థాపింపబడినది. నిజాం రాష్ట్రములో ఇట్టి సంస్థ నిది యొకటియేయని చెప్పవచ్చును. ఇందు గల వివిధ తరగతులలో ౧౫౦ మంది విద్యార్థులు గలరని తెలియుచున్నది. పాఠశాలకు అందమైన భవనము గలదు. ఇద్దరు ఆంగ్లేయులు అధ్యక్షులుగ నున్నారు. విద్యార్థులకు భాషా జ్ఞానముతో పాటు వివిధవృత్తి విద్యలు నేర్పబడును. ప్రతినిత్యము అర్ధదినము విద్యార్థులు టంకసాలయొక్క కర్మాగారములలో పని చేయవలయును. నిజాం రాష్ట్రములో నున్న విద్యాసంస్థలలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి గాంచిన ఈ సంస్థ యొకటియే దేశమునకు లాభప్రదమైనదని చెప్పవచ్చును.

ఈ సంస్థయొక్క పరీక్షలు ఆగస్టు నెల ౧౫ వ తేది నుండి ౨౨ వ తేదీవరకు జరిగినవి. ఫలితములు స్థలాంతరమున ప్రచురించియున్నాము. అవి చాల నిరుత్సాహకరముగ నున్నవి. పరీక్షా పత్రములు కఠినముగ నుండెననియు, కర్మాగారములలో తాము బాగుగపనిచేసినను, ఫోర్మెనువిద్యార్థుల కనుకూలముగనే రిపోర్టు చేసినను, అధ్యక్షులు ఆరిపోర్టువలన విద్యార్థులు తృప్తికరముగపని చేయలేదని అభిప్రాయపడిరనియు, విద్యార్థులు తెలుపుచున్నారు.

ఈ పాఠశాల అధ్యక్షులు విద్యార్థులు అన్ని విషయములలో కృతార్థులు కాలేనియు హాజరీ తక్కువ యుండెననియు తెలిపియున్నారు. దీనివలన ఈ పాఠశాలోపాధ్యాయులు శ్రద్ధతో విద్యార్థులకు బోధించలేదనియో, లేక బోధించినను కూడ విద్యార్థులు తగిన అర్హత కలవారు కానందున దానిని గ్రహించలేదనియో తెలుచున్నది. హాజరీ తక్కువయున్న అది విద్యార్థుల లోపమనియే చెప్పవచ్చును. కాని విద్యార్థులకు శ్రద్ధతో బోధించిన పిమ్మట ఇంతటి నిరుత్సాహకరమైన ఫలితము లే విధా నస్థయుండైనను కలుగలేదు. ప్రతి పాఠశాలయందు పరీక్షాఫలితములు బట్టియే పాఠశాల ప్రధానోపాధ్యాయులకును. ఇతర బోధలకును, వేతనముల నిర్ణయము జరుగుచుండును. ఈ పాఠశాల ఉపాధ్యాయుల కట్టి నిర్బంధములేదా? ఉన్నచో ఇట్టి ఫలితములకు బాధ్యులెవరు? మన రాష్ట్రములో వృత్తివిద్యలపై ప్రజలకింకను అభిమానము కలుగలేదు. ప్రజలదృష్టి యింకను ప్రభుత్వ నౌకరీలపైననే కలదు. ఇట్టి సందర్భమున యీ ఫలితములు ఇంకను నిరుత్సాహము కలిగించుననుట తథ్యము. సంవత్సరము పూర్తియు కష్టించిన పిమ్మట పైతరగతికి చేర్చకుండిన విద్యార్థులకు కూడ నిరుత్సాహము కలుగును. ఇంతవరకు చదివిన విషయములనే మరల చదువుటకు వారు ఇచ్చగించరు. కనుక పాఠశాలాధ్యక్షులు ఫలితముల గూర్చి పునరాలోచించగలరని మేము కోరుచున్నాము.

కర్మాగారముల పనిగూర్చి వారమున కొకసారి పాఠశాలాధ్యక్షులు రిపోర్టు తెప్పించుకొని విద్యార్థులు బాగుగ పనిచేయకున్న వారిని మందలించినను, దానిపైన కూడ శ్రద్ధ వహించకున్న అట్టి విద్యార్థుల తొలగించినను, బాగుండును. కాని సంవత్సరాంతమున పరీక్షా ఫలితములు ప్రకటించునపుడు ఫోర్మెన్ రిపోర్టు పరిశీలించి విద్యార్థులు తృప్తికరముగ పనిచేయలేదని తెలుపుట పాడిగాదు. విద్యార్థులెట్లు పనిచేసిన తృప్తికరముగనుండునో మొదటనే నిర్ణయించవలయును. కనుక ఈ విషయముకూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గమనించవలసి యున్నది.

జవాహరిలాల్ నెహ్రూగారు

లాహోరు కాంగ్రెసు అధ్యక్షులగు పండిత జవాహరిలాల్ నెహ్రూగారు నైని జైలునుండి విడుదలచేయబడిన వార్త స్థలాంతరమున ప్రకటించియున్నాము. జైలునందు వీరి శరీర బాగుగ లేనందున చిక్కిపోయిరని తెలియుచున్నది. జనకుడగు పండిత మోతీలాల్ నెహ్రూగారు ఇటీవలనే కారాగార విముక్తినొంది మసూరినందు ఆరోగ్యము పొందుచున్నారు. జైలు నిబంధనల ప్రకారము ప్రతి ఖైదీ ఆరోగ్యము కాపాడుట జైలు అధికారుల ధర్మమై యున్నది. కాని జాతీయ మహా సమరమున పోరాడుచు జైలునకేగిన దేశ బాంధవులు ఇంచుమించుగా అందరను ఏదో ఒక బాధచే పీడింపబడుచున్నారు. కారణము దురూహ్యము. దీని వలన ప్రభుత్వము వారి పరువునకు లోటువచ్చునేమో యని భీతిల్లుచున్నాము. కాన వీరు ఖైదీలపట్ల జాగ్రతగా మెలంగ వలయునని కోరుచున్నాము.

భారతజాతీయ మహాసభాధ్యక్షులగు వీరి యుత్సాహము తగ్గలేదు. వీరు పూర్వముకన్న ద్విగుణీకృతోత్సాహముతో స్వాతంత్ర్య సమరమును నడిపెదరుగాక!

విద్యార్థుల సమ్మె

మహబూబు కాలేజి విద్యార్థులలో ౨౫౦ మంది నాలుగు, ఐదు, ఆరవ ఫారముల వారు శనివారము నాడు క్రికెటు ఖేలనము వీక్షించుటకై పాఠశాలాధికారులు ఉదయము తరగతులు ఏర్పాటు చేయనందున సమ్మెకట్టిరి. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల దరఖాస్తుపై సోమవారమునుండి ఉదయము తరగతులు ఏర్పాటు చేయుదుమని తెలిపిరట. కాని శనివారమునాడు విద్యార్థులు వచ్చి పూర్తిదినము పాఠశాల యున్నదని తెలిసికొని వెంటనే ఖేలనములా మటకై వెడలిపోయిరి. దానిపై గైరుహాజరున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జుర్మానా విధించిరి.

ఇదేవిధముగా సెయింటు జార్జి హైస్కూలు ౧౫౦ మంది విద్యార్థులు సోమవారమునాడు పాఠశాలకు రాలేదు. వీరు కూడ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు నిచ్చియుండిరి. కాని పూర్తిదినము స్కూలు నుండుటచే బోర్డింగునందలి విద్యార్థులే పాఠశాలకు వచ్చిరి.

స్థానిక వార్తలు

ఉస్మానియా రష్ట్రాలా బహాదురు

కోటకు రెండు సంవత్సరముల జీతముల సెలవు అంగీకరింప బడెను

లా కాలేజి

మహమూద్ అహమదుసా॥ ఖైతుల్లాసా॥ ఉస్మానియా విశ్వవిద్యాలయ లా కాలేజియందు ప్రొఫెసరులుగ నియమింపబడిరి వీరికి ప్రతిదినము ౨౧౦ లు యివ్వబడును.

నాంపల్లి హైస్కూలు భూమి

నాంపల్లిలో నున్న ఉస్మానియా హైస్కూలు క్రొత్త నా అక్కర గల భూమి కొనుటకై అంగీకరింపబడినది

మోటారులు ఢీకొనుట

౧ స్త్రీకి బలమగు గాయములు తగిలినందున

మరణించెను

మొన్న సోమవారమునాడు భువనగిరినుండి జాను పల్లి స్టేషను (మెదకుజిల్లా)వరకు కిరాయి మోటారుబండ్లు వచ్చుచుండగ పర్వతగూడెం వద్ద ఢీకొనుటచే ఒక స్త్రీకిని శిశువునకు బలమయిన గాయములును, ఇతరులకు స్వల్పగాయములు తగిలినవి, సోమవారమునాడు రెండు కిరాయిమోటారులు హైదరాబాదునకు వచ్చుచుండెను. ఒక మోటారు డ్రైవరు తనయందలి ముందుపోనిచ్చుటకై కోరెను, మొదటివాడు స్థలమొసగలేదట, రెండవను యతివేగముగ వచ్చుచుండుటచే బాలన్సుతప్పి వెనుకబండి ముందరిబండిని ఢీకొనెను. అందుచే ముందరబండి బోల్తాపడెను ఎల్లమ్మ యను స్త్రీ, సంవత్సరము వయస్సుగల శిశువుతో మోటారు క్రిందబడెను. అందుచే తీవ్రమయిన గాయములు తగిలెను ఆమెను సికింద్రాబాదు సివిల్ ఆసుపత్రికి తెచ్చిరి కాని ఆమె నాటి రాత్రియే మరణించెను. పోలీసు విచారణ జరుగుచున్నది.

ఆంధ్రరోవరు స్కౌటు వార్షికోత్సవము

ఆంధ్రరోవరు స్కౌటు వార్షికోత్సవము రెడ్డిహాస్టలు హాలునందు శుక్రవారము సాయంత్రము జరుగును

వ్యవసాయకులసభ

ఈ సమావేశము వ్యవసాయ శాఖాధ్యక్షులగు బి కొలిన్సుగారి యాజమాన్యమున అక్టోబరు ౨౫ తేదిన ౧౦ గంటలకు పరిశ్రమలశాఖా కార్యాలయమున జరుగును

స్వదేశీలీగ్ కార్యాలయము

స్వదేశీలీగ్ కార్యాలయము మేజరు ఎం. జి నాయుడుగారి గృహమునుండి నెం॥ ౭౨౨ పేరింబాగు రెసిడెన్సి బజారుకు మార్చబడినది.

హత్య

ఉస్మానాబాదులో నొక హత్య జరిగినది. భూమి ధనాసని ఎల్లుటగూర్చి రెండు పక్షలు బయలుదేరెను వీరిలో పోట్లాటుండెను. ఒక పార్టీవారు రెండవ పార్టీకి చెందిన ఒక వ్యాయామవాదిని గుజ్జు భవాని ముట్టుకొనెనని కర్రతో కొట్టిరి. దానిచే ఆ వ్యాయామవాది చనిపోయెను. పోలీసు వారు చాలానుచేసిరి హంతకుని విచారణ జిల్లా మెజిస్ట్రేటువద్ద జరుగుచున్నది

బసాలత్జా మోటారు ప్రమాదము

అక్టోబరు ౭ తేది సోమవారమునాడు మెదకునుండి ౧౫ మయిళ్ల దూరమున మోటారు ప్రమాదము జరిగినది. నవాబు బసాలత్జా బహాదురు నిజాం సాగరుకు మోటారుపై పోవుచుండిరి. మోటారుబండి అతివేగముగ పోవుచుండెను. బండి మలుపు సమయమున ౧౫ అడుగుల లోతు బావిలో పడి తల్లక్రిందు యయ్యెను. ముందరి అద్దములు తునకలయ్యెను. మోటారు డ్రైవరుకును ఒక నౌకరునకు బలమగు గాయములు తగిలినవి.

లింగంపేట కొరకు వెనకనుండి వారికే మరియొక మోటారు బండి వచ్చెను వారు వచ్చి గాయములు తగిలిన వారిని మెదకు మిషను ఆసుపత్రిలో చేర్చిరి. నవాబుగారి చేతికి స్వల్ప గాయము మాత్రమే తగిలినది. వారు ఆనాడే హైదరాబాదుకు మరలి వచ్చిరి.

శాసన సభాసమావేశము

౧౩౪౦ ఫ॥ ప్రథమ శాసన సభా సమావేశము రేపు గురువారమునాడు ౯½ గంటలకు జరుగును.

(హెచ్. ఎస్.)

ప్లేగురిపోర్టు

ఆజరు ౭వ తేది ప్లేగురిపోర్టునుబట్టి పురానీ హవేలి, షారుల్ షఫా, లాల్ దర్వాజ ౧, ఒక్కొక్కరుము వ్యాధిగ్రస్తులైరి. పురానీ హవేలీలో ౧ మరణించెను. వ్యాధి ప్రారంభమయిన నాటినుండి ౯౧ గురు వ్యాధిగ్రస్తులై ౫౪ గురు మరణించిరి. హెల్త్ క్యాంపులలో ౨౨౪గురు ఉన్నారు. ౭౨౨౩ గురికి టీకాలు వేయబడినవి.

ఉస్మానియా టెక్నికల్ ఇన్స్టిట్యూటు

పరీక్షా ఫలితములు

ఈ కేంద్ర సాంకేతిక పాఠశాల పరీక్షలు అబాను ౧౫వ తేదీనుండి ౨౨వ తేదీవరకు జరిగినవి. ౩౫౦ అభ్యర్థులలో దిగువ ౭ గురు కృతార్థులైరి:—

సంఖ్య	టికెటు నెంబరు	వృత్తి-శాఖ బ్రాంచి
౧	౭౮	ఫౌండ్రి
౨	౨౧౪	,,
౩	౨౨౩	,,
౪	౨౭౪	,,
౫	౭౨౫	ఫిటింగ్
౬	౭౩౩	వడ్లపని
౭	౭౫౬	,,

ఇతరులకు దిగువ కారణముల వలన పై తరగతులకు ప్రమోషన చేయ:—

(౧) ఒకటికంటె హెచ్చు విషయములలో కృతార్థత కొంద కుంటుట

[౨] సంవత్సరములో నగటున ప్రతిశత ౭౫ దివసముల హాజరు లేకుండుట.

[౩] విద్యాశాఖ పార్ముల సండి సంది రిపోర్టు లేకుండుట.

[హెచ్. ఎస్. ఎస్.]

వైటుసిటినిర్గమనము

శనివారమునాడు రాత్రి ౧౧ గంటలకు నాంపల్లి స్టేషనునుండి ప్రత్యేక రైలుబండిలో ఈజాదపుకంపెని వెడలిపోయెను. కంపెనియొక్క యుద్యోగికిని మా ప్రతినిధికిని దిగువసంభాషణ జరిగినది:—

ప్రతినిధి,— మీరిప్పుడెచటికి బోవుచున్నారు?

ఉద్యోగి,— మద్రాసునగరమునకు పోవుచున్నాము.

ప్రతినిధి,— మీరుపుడు తిరిగివచ్చెదరా? ఈ నగరము విడుచుచున్నారా?

ఉద్యో:— మాకంపెని ఏనగరమునందైనను నెలనెల పదిహేను రోజులకన్న హెచ్చుగుండదు. ఇచట కొన్నికారణములవలన మూడునెలలు ౧౫ రోజులు నిలిచిపోయెను. ఇప్పుడు ప్రభుత్వమువారి ఆజ్ఞపైననే వెడలిపోవుచున్నాము;

ప్ర:— ఈకాలములో మీకంపెని యేమిసంపాదించెను?

ఉద్యో:— ఇచట మూడులక్షలు సంపాదించెను. ఈ మొత్తము ఇతర నగరములకన్న హెచ్చనియే చెప్పవచ్చును.

ప్రతి:— ఈలోపల ఖర్చేమయి యుండవచ్చును?

ఉద్యో:— ౧౫ వేలకన్న హెచ్చుకాదు.

ఎచ్. ఎన్.

సత్యాగ్రహికి శిక్ష

హైద్రాబాదునుండి సత్యాగ్రహము మొదలుపెట్టిన శ్రీయుత రామస్వామిగారికి ౬ నెలల శిక్ష యొసగబడెను.

కోర్టునాజం సా॥ దౌరా

వీరు ఇదివరకు ౭ జిల్లాలలో దౌరాచేసిరి, ఇంకను ౫ జిల్లాలలో దౌరాచేయవలసి యున్నది. వారిదౌరాదిగువ కార్యక్రమముప్రకారము జరుగును.

౧౦	ఆజరు	హైదరాబాదునుండి ఖాజీపేటకు
౧౧—౧౨	,,	వరంగలులో నివాసము
౧౩	,,	ఖాజీపేటనుండి కరీంనగరము పెద్దపల్లి మార్గమున
౧౪—౧౫—౧౬	,,	కరీంనగరములో నివాసము
౧౭		కరీంనగరమునుండి హైద్రాబాదుకు పెద్దపల్లిమార్గమున.

ఎచ్. ఎన్.

మహారాజా బహద్దరు

మహారాజా కిషనుప్రసాదు బహద్దరు వరంగల్లు నుండి ఆదివారము రాత్రి ౧౦ గంటలకు తిరిగి వచ్చిరి.

వివిధవార్తలు

మోటారుడ్రైవర్లు

౧౫ వేల మందిని చంపిరి.

అమెరికా సంయుక్త రాష్ట్రములలో ౭ సంవత్సరములలో తప్పుతాగినమోటారు డ్రైవర్లు ౧౫ వేలమందిని చంపిరనియు ౫ లక్షల మందికి గాయములు తగిలించిరనియు ప్రకటింపబడినది.

ఈతపందెము

కలకత్తాలో ఈతపందెములో మల్లిక్ గారు గెలిచిరి. వీరు హుగ్లీ నదిలో ౩౦ మైళ్ళు ౫ గంటల ౩౭ నిమిషముల లో ఈదిరి.

జనాబా లెఖలు

సి. రాజగోపాలాచారిగారు జనాభా లెఖలను భారతీయులు పూర్తిగ బహిష్కరించవలయునను సూచనను గావించుచు పండిత మోతీలాలు నెహ్రూగారికి తంతినంపిరి.

దీపావళికై నూతనవస్త్రములు కొనరాదు

సి రాజగోపాలాచారిగారు మద్రాసులోని యొక సభయందు యుపన్యసించుచు దీపావళిపండుగకు నూతనవస్త్రములు కొనరాదనియు, భారతదేశ నాయకుడు మహాత్మాగాంధిగారును ముప్పదివేల భారతి సోదర సోదరీమణులును చెరలపాలైరని నిర్బంధింపబడియుండ నూతనవస్త్రముల ధరింపరాదనియు ఈ ధనముతో నెహ్రూ సహాయనిధికి దానము గావించవచ్చునినియు, దీపావళినాడు ప్రసంగములందును లేక ప్రతివిధియందును సభలు సమావేశ పరుపవలయుననియు సెలవిచ్చిరి.

పోలీసుదాడి

కలకత్తా నగరమున అక్టోబరు ౧౩ వ తేదిన పోలీసువారు ౫ కి యువకులను విదేశవస్త్రములు కాల్చిరని అరెస్టు చేసిరి.

ఐర్లాండు ఉదద్యమము

ఇంతవరకు జరిగిన సంధిప్రయత్నములు నిష్ఫలములైనవి. మరల యొకసారి కాంగ్రెసు నాయకులతో సంధిజేయ ప్రభుత్వమువారు ప్రయత్నము చేయుచున్నారు. భారతదేశమందుగల యితర రాజకీయసంఘముల నాయకులు ప్రభుత్వములో నేకీభవించి రౌండు టేబిల్ సభయందు పాల్గొనియున్నారు,

ఐరిషుదేశ చరిత్ర పఠించినవారో ప్రస్తుత భారతదేశపు సంధి ప్రయత్నములు సభ మొదలగువాని గురించి చూచి కాంగ్రెసు అవలంబించిన విధానమును ప్రజలు తిమంటబట్టాడే విచ్ఛిన్న చేయగలుగుదురు. ప్రభుత్వాహ్వానము నొప్పుకొని సభకు వెడలిన ప్రతినిధులకుకూడ తెలియగలదు

డిసెంబరు ౧౯౨౦ సంవత్సరమున ఐర్లండునందు గొప్ప విప్లవము జరిగినప్పుడు ఇంగ్లండు ప్రధానమంత్రులగు లాయడ్ జార్జిగారితో సంధికై ప్రయత్నించిరి.

సంధిప్రయత్నములు జరుగుచుండెను. సిన్ఫెన్ పార్టీకూడ చాల హానికలిగెను. ఐరిషు దేశము క్లిష్ట పరిస్థితులలో యున్నప్పుడు ఈపార్టీ సభ్యులగు ఫాదర్ మైఖేలుగారు లాయడుజార్జి గారికి టెలిగ్రాము తంతినంపిరి.

మీరు అవతలికాలములోనే సంధిజేయుదుమని తెలిపితిరి, ఐర్లండుకూడ సంధి కోరుచున్నది. తాము ఆరంభమున యవలంబించు విధానమెద్ది. ఈపార్టీ యధ్యక్షులు అమెరికాలో యుండుటచేతవారు గ్రిఫ్తుగారు తాత్కాలికాధ్యక్షులుగనుండి వీరిని జైలులో వేసిరి. ఎంత శిక్షించినను గ్రిఫ్తుగారు తమ మాటను విడువలేదు, వీరు యిాస్థితియందైనను నిర్భయముగ మేమెన్నటికిని నెవ్వరికిని లొంగజాలమనియనిరి

సెలవు

బందోబస్తు మహాకమాను పూర్వము మొహర్రమునెలగ నున్న గులాముస్తఫాసా॥ మరేసినవారముగ చేసినందున ఆదివారమునాడు సెలవొసగ బడినది.

ఉదయము కచ్చేరీలు

బహీరాముద్దౌలా క్రికెటు పందెము ఫైనల్ వలన సోమ, మంగళ, బుధవారములు దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయములు ఉదయమున ౭ గంటలనుండి ౧౨ గంటల వరకు ఏర్పాటుచేయ బడెను.

ఎచ్. ఎన్.

నూతన ఆర్డినెన్సు అమలులోకి తెచ్చుట

బొంబాయి రాష్ట్రమునందుగల వివిధ జిల్లాల లోకల్ కాంగ్రెసు సంఘములు అక్రమమయినవని గవర్నమెంటు గజెటులో ప్రకటింపబడెను.

౫౬ గురు శిక్షింపబడిరి

అక్టోబరు ౧౧ తేదిన పట్టుబడిన ౫౬ గురిని బంగళా న్యాయాధికారి ౩ మాసములనుండి ౧౮ మాసములవరకు వివిధంబుల శిక్ష నొసగిరి. ధర్మానందు గోసంఖేగారికి ౧౮ మాసముల శిక్షయు రు ౨౦౦ జుర్మానా విధించిరి, జుర్మానా చెల్లించనియెడల మూడు మాసములకిదన శిక్ష అనుభవించవలెనయును. ముగ్గురు స్త్రీలకు మూడు మాసముల శిక్ష నొసంగెను.

భారతదేశము గూర్చి లండనులో సభ

లండను నగరమునను భారతజాతీయ సభవారి యాజమాన్యమున ఏర్పడు సభ సమావేశమయ్యెను దాదాపు ౧౫౦ భారతీయులు విచ్చేసిరి కమ్యూనిస్టు పార్టీ వారుకూడ పాల్గొనిరి. వీరల్లరు నేకగ్రీవముగ హిందూదేశము బ్రిటిషువారితో సంబంధము త్రెంపుకొనవలెయుననియు సంపూర్ణ స్వాతంత్ర్యము పొందవలయుననియు తీర్మానించిరి. అయుధ విసర్జనము, ప్రపంచశాంతి, ఆర్థికాభివృద్ధి భారతదేశపు వ్యవసాయకులయొక్కయు కార్మికుల యొక్కయు సమిష్టి ప్రయత్నముపై ఆధారపడి యున్నదని తెలిపిరి.

ఈసభవారు యేకగ్రీవముగ రౌండుటేబిల్ సభను నిరసించిరి.

కాలిజోళ్ళ ప్రదర్శనము

లండను ఇంపీరియల్ ఇన్స్టిట్యూటు అధ్యక్షులగు విలియంఫస్సుగారు పరిశ్రామిక ప్రదర్శనమునందు వివిధ కాలములయందు చర్మము నుపయోగించిన విధానము, కాలిజోళ్ళు వివిధావస్థల మార్పుల గురించియు ప్రదర్శించిరి. పురాతనకాలమందు ఈజిప్టు దేశమునందు వాడు చెప్పులు చూపబడెను.

పోలీసులు తుపాకులుకాల్చుట

పోలీసువారు తురియా నాగూపుర గ్రామమునకువెడలి అటవీసత్యాగ్రహము జరుగకుండునట్లు చేసిరి వారు తిరిగివచ్చుచుండ కొంత జనసమూహము లాఠీలతో వారినెదిరించెనట, అందుచే పోలీసువారు తుపాకుల ప్రేల్చిరి, ఇద్దరు చనిపోయిరి. ౯ గురికి గాయములు తగిలినవి,

కిఫాయితుల్లా సా॥ కు శిక్ష

ఎమ్మెల్సీ ఉలెమా అధ్యక్షులును, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులును అగు ముఫ్తీకిఫాయతుల్లా సా॥ కు ఆరునెలలశిక్ష విధింపబడినది.

డివిలెగారి సానుభూతి

భారత జాతీయసభా లండనుశాఖవారు రౌండు టేబిల్ సభకు డివెలెరాగారి నాహ్వానించిరి. వారు పాల్గొనుటకు నిరాకరించుచు దిగువసానుభూతిలేఖను బంపిరి:—

నాకు బ్రిటిషుజాతిపై చాలవిశ్వాసములేదు. నాసిఫారసులు మీ కేమియుపయోగపడవని నానమ్మకము. బ్రిటిషు దేశమందు మీకు స్నేహితులున్నయెడల వారు సహాయము తీసుకొనుడు. నేను భారతదేశ విషమపరిస్థితుల ఐర్లండు దేశీయులకు తెలుపగలను

[ఐదవపేజీ తరువాయి]

బ్రాహ్మణేతర వీరుల చరిత్రమే నిదర్శనము. అందు బహ్మనాయుని సిబిరములో మాలలుకూడ సహపంక్తి భోజనముచేసినట్లు నిదర్శనములు కలవు.

కాలముమారినది. ఇప్పుడు ముసల్మానులను గూడజయించివచ్చిన క్రైస్తవులు మనతోబాటుగ నివసించుచున్నారు. క్రైస్తవ ముసల్మాను మతములవృద్ధిచేయువారుహిందువులె. హిందువులీ రెండు మతస్థులకన్న చాల బలహీనులై తేజోహీనులై యున్నారు. రైళ్ళు, హోటల్లు, సిటీగోట్టములు, యంత్రసిద్ధవస్తువులుగలకాలమిది. విదేశములనుండి జామ్, బిస్కిట్, పెప్పరుమెంటు, డబ్బావాలు, దిగుమతియగుకాలమిది. గొప్పపరివర్తనము ప్రపంచమందు జరుగుచున్నది. మనము ప్రాతపాఠములే చదువుకొనుచుండిన వృద్ధికిరాము. కావున మా యాంధ్ర సోదరులాలోచించుకొందురుగాక.

భారతదేశమునకధినివేశ ప్రతిపత్తి ఆవశ్యకత

అధినివేశప్రతిపత్తి రెండుదేశములకు లాభమే

సంపూర్ణస్వాతంత్ర్యముకోరుట మన శక్తులన్నియు బ్రిటిషువారికి వ్యతిరేకముగ కేంద్రీకరించుటయే. భారతదేశమింకను యూరోపుసేవ చేయవలసియున్నది.

భారతదేశము ఇంగ్లండుతోసంబంధము త్రెంపుకొనరాదు. బ్రిటిషుసామ్రాజ్యము నందుండి స్వాతంత్ర్య మనుభవించినచే ప్రస్తుతము లాభముకలదు.

(నవాబు మిర్జాయార్జంగు బహాదురు)
ప్రధానన్యాయమూర్తులు

(3)

ప్రజలెప్పటికి విధేయులై యుండజాలరు. ఏదేని యుద్యమము బయలుదేరిన దానిలో పాల్గొనెదరు. ఇర్విను ప్రభువుకన్న గాంధీ మాలవ్యాగార్లు ప్రజల నెక్కువ నాకర్షించగలరు. ప్రజలకు ప్రత్యేక కష్టములు కొన్నిగలవు. గత శతాబ్దములో గ్రామ పరిశ్రామికులకు యెంతయో నష్టముకలిగినది. దేశమునందు తంతి, రైళ్లు, విద్యుచ్ఛక్తి మున్నగు ఎన్నియో సౌకర్యములున్నను వ్యవసాయకులు తాము బీదవారమనియే తలంచుచున్నారు. విద్య, యందును, ఆరోగ్యముయందునుకూడ పూర్వమువలెనే వెనుకబడి యున్నారు. గ్రామము వెలుపల ఏమి జరుగుచున్నదో వారికి దెలియదు. అయినను వారికి విషయ గ్రహణశక్తి మాత్రము గలదు. శాసనోల్లంఘనము మేలైనదని నేను చెప్పజాలను. ఏలయన ఈ పద్ధతి అలవాటు పడినచో ముందే ప్రభుత్వము వ్యతిరేకముగనైనను దీనిని ప్రయోగించుటకవకాశము కలదు. ప్రస్తుత సత్యాగ్రహోద్యమమువలన నీ పర్యవసానమును తేల్చగలిగితిని:—

(౧) ఈ యుద్యమమునందు పాల్గొనుచున్న వారి ధైర్యసాహసములు ప్రశంసింపదగినవి.

(౨) ఈ యుద్యమము యువకుల బాగుగ నాకర్షించెను దేశీయుల రక్తములో ఇంగ్లండుపై నిరసనము వ్యాపించిపోయిన దీనిని తొలగించుటకు శతాబ్దములుగడచును.

(౩) స్వాతంత్ర్యసమరములో పాల్గొని పలు బాధలనొందుచున్న వారిపై సానుభూతిచూపని వారెవరును నాకు గన్పట్టలేదు. ఈ సానుభూతి దిన దినము వృద్ధిజెందుచున్నది.

కనుక భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసగిన రెండు దేశములకును లాభప్రదముగ నుండును. ఫిలిప్పైను ద్వీపములకు స్వాతంత్ర్య మొసగినంతనే అమెరికాగౌరవము తగ్గలేదు.

అధినివేశప్రతిపత్తి నొసగకున్న

సత్యాగ్రహోద్యమమువలన అపజయమేకలిగినను నాకు ఒక విషయముమాత్రము తట్టుచున్నది. ప్రస్తుతము స్వాతంత్ర్యసమరమున పాల్గొనుచున్నవారు భావికాలమున అధినివేశ ప్రతిపత్తి కన్న తప్పనట్టి ఏవిధమైన రాజ్యాంగవిధానము నొప్పుకొనరు. ఇంగ్లండు తనకు తోచిన రాజ్యాంగ విధానమును చేయవచ్చును. ప్రస్తుతమున్నటువంటి శాసనసభలను, మ్యునిసిపాలిటీలను, లోకలుబోర్డులను భారతీయులు బహిష్కరించ వచ్చును; లేదా వానిలోచేరి వానిని ధ్వంస మొనర్చుటకు ప్రయత్నింపవచ్చును. శాసనసభలలో అవిశ్వాస తీర్మానములవలన దేశములోనింకను అవిశ్వాసము వ్యాపించగలదు. శాసనసభలుకేవలము సామ్రాజ్యవాదుల (Conservative minds) నాకర్షించిన రానురాను ఇట్టివారు జాతీయవాదులు కాగలరు. ప్రభుత్వమువారు ౧౯౧౯ సం॥రము పిమ్మట నున్న రాజ్యాంగవిధానమును అమలునకుదెచ్చిన ఇది అన్నిటికన్న నీచమైన విధానముగనుండగలదు. నాకన్న ఇంగ్లండుకు బాగుగ తెలియును. ప్రస్తుత కాలమున ప్రజాభిప్రాయము లేనిది ప్రభుత్వముసాగజాలదు. కొందఱు ఆంగ్లేయులు విద్యాధికులనిందించుచువిద్యాగంధములేని ప్రజలమెచ్చుకొనుచున్నారు. కాని విద్యాధికులుకూడ వారిలోనుండివచ్చినవారే రేపుప్రజలుకూడ వారిపక్షముననేచేరుదురు.

ఇపుడు సంపూర్ణస్వాతంత్ర్యము కోరబడుచున్నది. కాని ఇంతవరకును గాంధీజీకూడ అధినివేశ ప్రతిపత్తి నొప్పుకొనియున్నారు. నెహ్రూని వేదికకూడ దీనినే కోరుచున్నది. వల్లభభాయి పటేలుకూడ దీనికేతృప్తి జెందెదమని ఒకసారి అనియుండెను. పండిత మదన మోహన మాలవ్యాగారు తమజీవితమంతయు ప్రభుత్వముతో సహకారము సలిపిరి. డాక్టరుఅన్సారిసా॥ ఒకప్పుడు సత్యాగ్రహోద్యమమును నిరసించిరి. శ్రీనివాస శాస్త్రిగారు అధినివేశ ప్రతిపత్తికొరకే ఇంగ్లండులో ప్రచారము చేయుచున్నారు. మన లాభమునకు సంపూర్ణ స్వాతంత్ర్య మెంత అనవసరమో అధినివేశ ప్రతిపత్తి అంత అవసరమైయున్నది. భారతదేశ మీ విధానముక్రింద ఇతరదేశముల దాడినుండి సురక్షితముగ నుండగలదు. సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చినతెల్లవారి ప్రపంచములో అమిత బలముగల ఏదేని ప్రభుత్వపు దృష్టి భారతదేశముపై పడవచ్చును. నిర్బలమైన స్వాతంత్ర దేశము చాలకాలము నిలువజాలదు. భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసగినచో ఇంగ్లండు భయపడ నవసరములేదు. సంపూర్ణ స్వాతంత్ర్యము కోరుట మన శక్తులన్నియు ఇంగ్లండునకు వ్యతిరేకముగ కేంద్రీకరించుటయే. ఇంతవరకు మనము పాశ్చాత్యులనుండి నేర్చుకొనినను ఇదియే చాలునని నేను చెప్పజాలను. భారతదేశము అభివృద్ధి జెందవలయునని కోరికయున్న ఇంకను కొన్నాళ్లు యూరోపు పాదసేవ జేయవలయును. జపానుకూడ ఇట్లుచేయవలసివచ్చెను. ఇతర యూరోపు భాషలకన్న ఇంగ్లీషుభాషను మనము స్వీకరించవలయును. దీనిచే లాభముకలదు. ఇంగ్లీషుభాష వలననే భారతదేశమునందుకూడ నాయకులకు వివిధ రాష్ట్రములతో సంపర్కము కలిగించెను. గత ౫౦ వత్సరములనుండి కాంగ్రెసు వేదికపై ఈ భాషలోనే అభిప్రాయములను వెల్లడించుటకు వీలగుచున్నది. కనుక నేను ఇంగ్లండుతో సంబంధము త్రెంపుకొనవలదని నా దేశీయుల కోరుచున్నాను.

పండిత జవాహర్ లాలుగారి విడుదల

రౌండు టేబిల్ సభగూర్చి వారి అభిప్రాయము

జాతీయ మహాసభా ధ్యక్షులగు పండిత జవహరిలాలు నెహ్రూగారు శనివారము సాయంత్రము ౩-౩౦ గంటలకు నైని చెరసాల నుండి విడుదల చేయబడిరి. వీరు మోటారులో ఆనంద భవనమునకు వచ్చిరి. వీరిరాకగూర్చి యెవరికి తెలియకయుండెను శ్రీమతి కమలా నెహ్రూ గారు యింటిదగ్గర లేకుండిరి ప్రక్కభవనమగు స్వరాజ్య భవనములోనున్న కాంగ్రెసు కార్యదర్శులగు గోవింద మాలవ్యాగారు మోటారు బండిని చూచి పరుగెత్తివచ్చి వారిని కౌగలించుకొనిరి. మోటారుబండిని తోలగ కమలానెహ్రూగారు వచ్చిరి అంత అలహాబాదుపట్టణములో నెహ్రూగారి విడుదల తెలియగ ప్రజలు ఆనంద భవనమున గుమిగూడిరి.


జవహరిలాలు నెహ్రూగారిని విశ్రాంతి గైకొనెదరా యని ప్రశ్నించ ఇంత కాలమేమి చేయుచుంటిమని బదులు చెప్పిరి, వీరు బాగుగనే కన్పట్టిరి. వీరు మొదట కాంగ్రెసు కార్యాలయమును పరిశీలించి పిమ్మటమిత్రులతో కలియుటకు ఆనంద భవనము లోనికి వెడలిరి.

రౌండుటేబిల్ కాన్ఫరెన్సు

రౌండుటేబిల్ సభగూర్చి ప్రీప్రెస్ ప్రతినిధి ప్రశ్నించ వారు దిగువ అభిప్రాయ మొసగిరి:—

..నేనింకను యుత్సాహముగనే యున్నాను ఆరోగ్యము బాగుగనే యున్నది. చేయవలసిన కార్యము చేయగలుగుదు నని ఆశగలదు. రౌండుటేబిల్ కాన్ఫరెన్సులో జరుగుచర్య మూసలమ్మకథకు తగి యున్నది.

వీరు అలహాబాదు నగరములో యున్న కాంగ్రెసు సంస్థలను దర్శించిరి



నెహ్రూగారి స్టేటుమెంటు

పండిత జవహరిలాలు నెహ్రూగారు దిగువ స్టేటుమెంటు నొసగిరి:—

ఆరునెలల విశ్రాంతికాలమైన తరువాత మరల నేను దేశీయులు లాహోరునందు నాకొసగిన పదవి చార్జి పుచ్చుకొనుచున్నాను. ఈ ఆరునెలలో శాంతియుతముగా యోధులు ధైర్యముతో స్వాతంత్ర్యసమరము నుసాగించినందులకు నేనెంతయు కృతజ్ఞుడను. ఇట్టి పరిస్థితులయందు నేను భారతదేశము యొక్క సుపుత్రునిగ చూపుటకు నాకు తగిన బుద్ధి కుశలత నొసగుటకు దైవమును ప్రార్థించుచున్నాను భారతదేశమునకై వందలకొలది చనిపోయిరి, ౧౦ వేలమంది గాయములు పొందిరి, ౫౦ వేలమంది బందీఖానాలలో క్రుంగుచున్నారు. వీరి త్యాగము మన దేశమునకు స్వాతంత్ర్యము సంపాదించుటకు మార్గము జూపుగాక!

కాంగ్రెసు ఆదర్శము

సోమవారమునాడు పండిత జవహరిలాలు నెహ్రూగారుపన్యసించుచు నిట్లు చెప్పిరి:—

నేను ఒక ఆక్రమసంఘమున కధ్యక్షుడుగ నుండుటచే గర్వించుచున్నాను. కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్యము నే కోరుచున్నదని అందరు తెలిసికొనవలయును. పూర్వము కాంగ్రెసుపద్ధతి వేరుగనుండెను. ఇప్పుడిన్నని భారతదేశమునందలి అన్నిజాతుల ఇముడ్చుకొనినది. కాంగ్రెసు కార్యక్రమములో ముఖ్యమైనవి విదేశవస్త్రములు, బ్రిటిషు వస్తువులు మత్తుపదార్థములు ఉప్పుపన్ను బహిష్కరణము చేరియుండును. ఇవిగాక వివిధపన్నుల నిరాకరణోద్యమములు జరుగుచుండవలయును. ఇంతవరకు స్వాతంత్ర్య సమరము యొక్క ఆరంభమయినది. రెండవ అంకము స్వాతంత్ర్య ప్రకారములు వేయుటతో ప్రారంభమగును. మనము పన్నులు చెల్లించనంతవరకు, బ్రిటిషువారిసేవ యవసరములేకుండ యుండవలయును. అందములో మన న్యాయవాదులు స్వల్ప విషయములకొరకు వాదించుచుంటే మనము ఇచ్చట ఇట్టి విషయములకై పోరాడెదము.

గ్రామసమాచారము

డాకూరు

కాలస్థితి

అజూరు ౫:— ఇటీవల వర్షములు కురిసినందున వరిచేలు బాగు నున్నవి. పెసర చేలకు నష్టము కలిగినది.

గ్రంథాలయము

అధ్యక్షులగు గుండేరావుగారు కీర్తిశేషులగుటచే గ్రంథాలయముపై ప్రజలకు శ్రద్ధ తగ్గినది. కాన కార్యనిర్వాహకులు గ్రంథాలయమును వృద్ధిపరచుటకు ప్రయత్నించెదరు గాక!

పాఠశాల

పాఠశాలయందు ముగ్గురు ఉపాధ్యాయులును, ౧౫౦ మంది బాలురును గలరు. పాఠశాలకై ఒక గదియొక్కయు, కావలసిన సామగ్రి కొఱకును, చందాలు ప్రజలనుండి వసూలు చేయబడెను. రు ౫౦౦ వసూలైనవి. కాని యింతవరకు పనిప్రారంభము ఉపాధ్యాయులు తెప్పించలేదు.

అబ్కారీ రాబడి తగ్గుట

౧౩౫౦ ఫ లో సారాయి విక్రయాదాయములో రు ౨౦౦ తగ్గినవి. ప్రజలు మద్యపాన విముఖులగుటయే దీనికి కారణము.

(హెచ్. ఎన్. ఎస్)

హనుమకొండ

మహారాజా బహదూరు పరిశీలనము

అజూరు ౭ ఆదివారము:— ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహదూరు ఖాజీపేటకు అజూరు ౨ మంగళవారమునాడు రాత్రి ౯ గంటలకు విచ్చేసిరి. స్టేషనుకు స్థానికాధికారులందరును వచ్చి స్వాగతమొసగిరి. బుధవారముదయము ౧౦ గంటలకు సహస్రస్తంభ మంటపమును వీక్షించుటకై విచ్చేసిరి. అచట వేదపాఠకులు ఆశీర్వచనములొసగిరి. అటనుండి మట్టెవాడ మీదుగ ఓరుగల్లుకోటను దర్శించుటకు వెడలిరి. వీరి వెంట మాలు శాఖాధికారులుండిరి. కోటనుండి ౧ గంటకు ఖాజీపేటకు వచ్చిరి. గురువారమునాడు ములుగుకు పోయిరి.

ఉపహార విందు

శుక్రవారమునాడు సాయంత్రము ౫ గంటలకు హనుమకొండయందున్న కొన్ని హోటలులో న్యాయవాదులు ఇతర ధనవంతుల పక్షమున మహారాజా బహదూరుకు విందొసగబడెను.

ప్రభుత్వ కార్యాలయములు

శనివారమునాడు మహారాజా బహదూరు వరంగల్లు, తహసీలు, మున్సిఫ్ కచ్చేరీలుగాక ఇచటనున్న ప్రభుత్వ కార్యాలయము లన్నింటిని పరిశీలించిరి. ౧౧ గంటలకు బోధనాభ్యాసన పాఠశాలకు వచ్చిరి.

ఓరుగల్లు కళాశాల

శనివారమునాడు ౧౨ గంటలకు ఈ కళాశాలకు విచ్చేసిరి. ఈ సందర్భమున నొక సభ సమావేశపరుపబడినది. హోలర్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు అబ్దుల్ అజీజ్ ఖాన్ సా॥ మహారాజా బహదూరుకు సన్మానపత్రము సమర్పించిరి. వారి గుణములు ప్రశంసించుచు ఉపన్యసింపబడెను, ఆ సందర్భమునకు తగిన ఉర్దూ పద్యము ఒకరు రచించి చదివిరి, పిమ్మట ౧ గంటకు మహారాజాగారు ఖాజీపేటకు పోయిరి.

ఖాజీ బాబాభాయి విందు

ఆదివారము సాయంత్రము మట్టెవాడయందు ఖాజీ బాబాభాయిగారు సర్ కృష్ణప్రసాదు బహదూరుకు విందొసగిరి. ఇందు స్థానికాధికారులు, వకీలులు, పెద్దలు ఉపస్థితులైరి. ఈ సందర్భమున ఫొటో తీయబడెను.

జనసమ్మర్దనము

మట్టెవాడయందు నేను రాజవీధులు జనులచే క్రిక్కిరిసిపోయెను. మహారాజబహదూరు సాయంత్రము ౫ గంటలకు బాబాభాయిగారి గృహమునుండి తిరిగి పోవుచుండగ జనసమూహములో నొక వైష్ణవబాలుడు క్రిందపడిపోయెను. అతనికి కొంత గాయమైనటులుండుటచే ఆసుపత్రియందు చేర్చబడెను.

ఖేలనములు

శనివారమునాడు సాయంత్రము ఓరుగల్లు కళాశాలలో మయిదాన ఖేలనములు [Shorts] జరిగినవి. మహారాజా బహదూరు మట్టెవాడనుండి తిరిగివచ్చుచు ౧౫ నిమిషములు నిలిచి ఖేలనములను వీక్షించిరి.

తిరిగి హైద్రాబాదకు

మహారాజాగారు ఆదివారము ౧ గంటకు ఖాజీపేట స్టేషనులో రైలునెక్కిరి. వీరిని సాగనంపుటకై స్టేషనుకు మాలు ఆపాలతు శాఖల అధికారులును, న్యాయవాద ప్రముఖులు వచ్చియుండిరి.

సెలవులు

మహారాజాబహదూరు పరిశీలనము జరిగినందున ఆదివారమునాడు సుభేదారి, జిల్లాతాలూకా కచ్చేరీలకు సెలవొసగబడినది. ఓరుగల్లుకళాశాలకు ఆది, సోమ వారములు రెండురోజులు సెలవొసగబడినవి.

(హైద్రాబాదు న్యూసు స్పెషల్ సర్వీస్)

ములుగు

అజూరు ౬ గురువారము:— సర్ కృష్ణప్రసాదు బహదూరు గారు సాయంత్రము నాలుగు గంటలకు వచ్చిరి. స్థానికాధికారులు వీరికి స్వాగత మొసగిరి

రామప్ప దేవాలయము

మహారాజా బహదూరు ఇచటికి సమీపములోనున్న చారిత్రాత్మక ప్రదేశములగు రామప్పదేవాలయమును దర్శించిరి. అందలి శిల్పకళానైపుణ్యమును చూచి ఆశ్చర్యపొందిరి. అనంతరము వీరు రాత్రికి ఖాజీపేటకు వెడలిరి.

ఎస్. ఎన్. ఎస్

జటప్రోలు

[స్వకీయ విలేఖరి]

శ్రీ శ్రీ జటప్రోలు సంస్థానాధీశ్వరులగు శ్రీ శ్రీ మహారాజా శ్రీ సురభి వేంకట జగన్నాథరావు బహదూరువారు పదహారవ తేదీ అక్టోబరు ౯ వ తేదీ గురువారమునాడు సంస్థాన అరణ్యప్రాంతమున వేటకు పోయి రెండు పెద్ద పులుల నవలీలగ వధించిరి. గడచిన సంవత్సరము మహార్నవమిదిన మిటువలెనే నొక శార్దూలమును వధించియుండిరి. చిరుప్రాయమునందే వీరింతటి సాహసమును ప్రకటించుటెంత సంతోషావహము.

తదానందమును వెల్లడించుచు శ్రీలక్ష్మీరాయ మిడిల్ స్కూలు భవనమునందు సభ జరిగెను. అందు ప్రధానోపాధ్యాయులగు వి. రామసుబ్బారాయుడు బి ఏ గారు కొన్ని ప్రశంసాపద్యములను చదివిరి.

పత్తిపైరు

౧౩౫౦-౫౧ వ ఫసలీ మాగిలో పత్తి ౨౦౫౩౫౫౩ ఎకరములు విత్తబడినవి. గతసంవత్సరముకన్న ౧౫౫౬౩౦ ఎకరములు తగ్గినవి. ఆగస్టునెల ఆఖరువరకు కాలవర్షములుగ లేకుండెను. అనుమానింపని మక్కువయుగ మరాట్వాడీ ప్రాంతములో పైరుకు నష్టముకలిగినది. సెప్టెంబరునెల మొదటి వారమున పర్బని, ఔరంగాబాదు, బీదరు జిల్లాలలో వర్షము బాగుగ కురిసినందున పైరుస్థితి బాగయ్యెను.

పత్తియొక్క విధము ననుసరించి దిగువ ప్రకారము లెక్కవడినది,—

కాకినాడ	౧౧౦౬౦	ఎకరములు
గావురాని	౭౯౭౩౩౫	,,
ఒమరా	౧౫౫౩౮౫౦	,,
వైసరణ	౫౪౩౦౨	,,

చెరుకుపంట

౧౩౫౦-౫౧ వ ఫ లో ౩౦౩౩౪ ఎకరములు వేయబడినవి. గత సంవత్సరముకన్న ౧౧౫౫ ఎకరములు తక్కువ. ఆగస్టు నెలాఖరువరకు బావుల నీరుకొరవచే ఆధారపడవలసి వచ్చెను. సెప్టెంబరు నెలలో వర్షము బాగుగ కురిసినందున మంచిస్థితికి వచ్చెను.

అశాస్త్రీయసమావేశముల ఆర్డినెన్సు

ఈ ఆరుమాసములనుండియు దేశమునందు శాసనధిక్కారణోద్యమము చాల ననర్థదాయకముగ నుండుటచేతను అశాస్త్రీయములగు సమావేశములు చాలవరకు దీని కాలవాలముగ నుండుటచేతను వానిపై తగుచర్యతీసికొని యాసమావేశములకు గల స్థిరాస్తుల నాక్రమించుకొనుటకును చరాస్తులను వశపరచుకొనుటకును స్థానికాధికారులకు నూతనాధికారము నొసగుటకు శ్రీరాజప్రతినిధిగారు నూతనముగ నశాస్త్రీయ సమావేశముల ఆర్డినాన్సు అను నొక శాసనమును శాసించిరి.

,,ఈ ఆరునెలలనుండియు శాసనధిక్కారణోద్యమము దేశమున జరుగుచున్నది. ఈకాలమునందాయుద్యమకారకులును సహకారులును శాసన ప్రతిష్ఠితమయియున్న ప్రభుత్వము సరికట్టుటయును, దేశమునందు సుస్థిరమయియున్న యధికారమును నిరసించుటకును చేయదగినదంతయు చేసిరి అమాయుకులయి చెప్పినమాటలను నమ్మునట్టి స్వభావముగల వారిని పురికొల్పి లాను తిరస్కరించి ప్రభుత్వమున కీయవలసినపన్ని నీయకుండునట్లు వీరొనర్చిరి. సైనికులను పోలీసులును గూడతమ రాజభక్తిని వీడునట్లు చేయుటకు ప్రయత్నములు గావించిరి. ప్రత్యక్షముగ నయినను పరోక్షముగ నయినను వారు దేశమునందు చాలకార్యస్థానములకు కారకులయిరి ఈ యుద్యమవాయకులు న్యాయమార్గములనెల్ల విడిచిపెట్టి యీ యశాస్త్రీయచర్యను తమ సమస్తశక్తితో కొనసాగింపవలయునను దృఢనిశ్చయము సువ్యక్తము చేసిరి

,,క్రిమినలు లా అమెండుమెంటు చట్టము ననుసరించి అశాస్త్రీయమని ప్రభుత్వముచేత నిర్ధారింపబడిన సంఘముల యాస్తులను వశపరచుకొనుట కధికార వర్గములకు చాలినంత యవకాశము శాసనములయందు లేదని వారును నా ప్రభుత్వమువారికిని తెలియపరచిరి. దేశమునందు కొన్నిభాగములయందు అందు ముఖ్యముగా గుజరాతు లోనగు జిల్లాలయందు పన్నులు నగరములయందును గ్రామములయందును ప్రధాన స్థలముల నేర్పరచుకొని యచటనుండి ప్రచారము చేయుచు నుద్యమకులు చట్టమును నిరాకరించునట్లును పన్నులను చెల్లింపకుండునట్లును చేయుచున్నారు.

కొన్నిక్రిమినలు లా అమెండుమెంటు చట్టముక్రింద నశాస్త్రీయమని నిర్ధారితములయిన సంఘములు స్థిరాస్తుల నాక్రమించుకొనుటకును చరాస్తులను, కొన్ని షరతులకు లోబడి స్వాధీనముచేసి కొనుటకును, తగిన యధికారము స్థానికప్రభుత్వమువారి కొసగుటకుగా నొక నూతనమగు ఆర్డినాన్సును శాసించుట సముచితమని తలంచుచున్నాను.

ఈ ఆర్డినాన్సు మూలమున జనసామాన్యము యొక్క హక్కుల నతిక్రమించుటయే తలంపు గాన దీని మూలమున నెట్టిలోను శాస్త్రీయసంఘముల యుపయోగమునకు ప్రజలొసగిన యాస్తుల కెట్టి యుపద్రవము కలుగకుండ ఆ ప్రజలయుద్యమములు చేరకుండునట్లు చేయుటకు నేను నా ప్రభుత్వమువారును శ్రద్ధవహింతుము. ఈ ఆర్డినాన్సు క్రింద నాక్రమించుకొనినగాని స్వాధీనము చేసికొనినగాని యాస్తులను ప్రత్యామ్నాయముగ నందులకు తగిన ధనాదికమును పరిహారమును స్వంతదారుల కొసగవలయునని స్థానిక ప్రభుత్వములవారికి నేనొసగినాను కాని యిట్టి సౌకర్యము కలుగవలయునని నా స్వంతదారులు తమ యాస్తిని సంఘములవారి యుపయోగమునకిచ్చినను తాముమాత్రము స్వయముగా గాని పరోక్షముగా గాని యీ యుద్యమముతోడ నెట్టిసంబంధమును లేకయున్నవారని నమ్మకము గలుగవలయును ఇంతయుకాక యీ రీతిని స్వాధీనము చేసికొనిన యాస్తులు ప్రభుత్వమువారి యుపయోగమునకక్కరలేనియెడల నా స్వంతదారులు దాని నింకమీద నశాస్త్రీయోద్యమమునకే యుపయోగింతురని నమ్మకముగలిగినట్లు ప్రకటింపబడినయెడల నా స్వంతదారులకు మరల నిచ్చివేయవచ్చునని నేను యాజ్ఞలనిచ్చియున్నాను.

ఈ ఆర్డినాన్సు ప్రకటనమయిన తక్షణమునను శాస్త్రీయములని నిర్ధారింపబడినట్టియు నిప్పుడశాస్త్రీయములని నిర్ధారింపబడనట్టియు సంఘములకిది వర్తింపదు. కావున ప్రజలిట్టిసంఘములకు తమ యాస్తులనిచ్చుట సంభవింపరాదని సూచించుచున్నాను,

ఇర్విన్ రాజప్రతినిధి గవర్నర్ జనరల్

హరిసన్గారి ప్రకటన

అక్టోబరు ౨వ తేదినాడు మహాత్మునండి బొంబాయికి విచ్చేసిన హారిసన్గారు ప్రస్తుత స్వాతంత్ర్యోద్యమము నిర్మాణ కార్యక్రమపద్ధతిపై నడుపవలయునని యు, దీనినిగురించి మనసారి యాలోచించి చెప్పవలయునని తమ యభిప్రాయమని యు, ప్రభుత్వ సంస్థలకు ప్రతిగా కాంగ్రెసువారు స్వదేశసంస్థలను నెలకొల్పుటయు యీసంస్థలు ప్రభుత్వ సంస్థలకు ప్రత్యామ్నాయ రూపమునకు వచ్చినను న్యాయస్థానములందలి వ్యాజ్యములసంఖ్య తగ్గించునని యు, ప్రజాసంఘము నగరప్రముఖులును వివిధ జాతులవారును సభ్యులుగాను కూర్చి ఈ సంస్థలు నియమములను పాటింపవలెనని, వివాదములను పరిష్కరించుచుండవలెనని వినిపట్టి సకాలముగ నచటచటనుండి సాంఘికబహిష్కారములవలన నష్టము నియమములను అల్లంఘించువారుగూడ ఎదేచ్ఛగా పరిష్కరింపఁ దూరులను జాతీయకళాశాలలు జాతీయవ్యాయామశాలలు విద్యాసంస్థలుగూడ నేర్పాటు చేయబడునని ఈసంస్థలు వ్యాయామములుగాను వివిధసంఘములద్వార పరిష్కారములు చేయుదురని నిర్ణయింపఁదగునని యు కాంగ్రెసుపక్షములందరును నిదే యభిప్రాయము గలిగి యున్నారని యు బహిష్కారోద్యమము సక్రమముగ సాగింపవలయునని యు ప్రకటించుచున్నారు,

పాణసంచా వలన నష్టములు

దీపావళిలో పటాసులు మొదలగునవి కాల్చుట, ఇట్టి శుభసమయమందు, విద్యార్థులైన పిల్లలు కట్టలు మొదలైన ఆటవస్తువులను వాడ కష్టపెట్టుదురు. బాలురు పిటపిటలాడు పటాకులకు విస్ఫోటింతురు. దీనివలన కలుగు చప్పుడువల్ల భారతీయ అజంతువులు వెంటనుండి పరుగెత్తుచుండగా అజ్ఞానులు వానినిచూచి పరిహసించెదరు.

సజ్జనులారా! ఇట్టి నిరాదరణమును వినుడు!

నిజముగా మన ఆనంద సమయములో ఈ జంతువులకు సహిత ము ఆనందము కలుగవలయును. కాని నిర్దయత్వము తో యీ నిర్దయచే దీనజంతువులు బాధింపబడుచున్నవి. దుఃఖము శోకము భయము వీరి అనుభవము జంతువులకు కలిగింపబడుచున్నది. ఇది మానవజాతికి యోగ్యమా?

బాణసంచా (అతిష్బాజీ) వలన జంతువులే గాక, పశువులు పక్షులు సహితము సాకి శబ్దమును పోలిన ధ్వనులవల్ల తమ గూడులలో కంపించుచున్నవి. భయమువలన ఆకలిలేమి ఇటునటూ పరువెత్తుచుండును. భరియు మిక్కిలి భయముచే అనేక పక్షులు మరణించు పోవుచుండును పక్షులేగాక, కట మెరుగని చిన్న బాలకులు ఎందరో ఈ అనర్థమువలన శరీరములు కాలి పోవుచున్నారు. అగ్నితోడి ఆటలు ప్రాణములతోచెరలాడుట యగును. దరిద్ర భారతదేశ పుత్రులారా! ప్రతి సంవత్సరము లక్షలాది రూప్యములను కాల్చి బూడిదచేయుట బుద్ధితోకూడిన పనియా? దుర్గంధయుతమును అనారోగ్య వాయువును వ్యాపింపజేయునట్టి ఈ దుర్వ్యయమునకు దియు భయంకరమునదియు అటను ఇప్పుడే మనము త్యజింపవలయును. దీనివలన లౌకిక, ధార్మిక లాభములు లేవు. ఇంతేగాక, నోరులేని జీవుల దుఃఖముతో కూడిన విట్టియావ్యలనుండి మానవజాతి రక్షింపబడును. అధముగాను మరియొక్క పుణ్యము ప్రాప్తించును.

ఇట్లు
శాస్త్రిగారు
గౌరవ కార్యదర్శి
శ్రీ జీవరక్షజ్ఞానప్రచారక మండలి

Printed and Published by G. Ramakrishna Reddi at Golkonda PowerPress, Hyderabad Dn Editor K. Balakrishna Reddy